


# మానవతకి మరో వసంతం

సత్యం మందపాటి

ఆ రోజు యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఆడిటోరియంలో, ఇండియన్ స్టూడెంట్స్ అసోషియేషన్ వారి టాలెంట్ షో జరుగుతున్నది.

నేనూ, ప్రసూనా కారు పార్క్ చేసి ఆడిటోరియం దగ్గరికి వచ్చేసరికి పది నిమిషాలు తక్కువ ఏడు అయింది. అంటే ఇంకో పది నిమిషాల్లో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నమాట.

బయట రిసెప్షన్ ఏరియాలో, చేతిలో టిక్కెట్లతో పక్కన ఫ్రెండ్ కవితతో, మా కోసం ఎదురు చూస్తున్నది అను.

“ఐ వజ్ వండరింగ్ వాట్ హేపెండ్ టు యు... నాన్నా” అన్నది నవ్వుతూ ఎదురు వచ్చి.

నాకూ, ప్రసూనకీ చెరో హగ్ ఇచ్చి, మా కోసం ముందుగానే కొన్న టిక్కెట్లు నాచేతిలో ఉంచింది.

“కరెక్ట్ టైమ్‌కే వచ్చాం కదా నాన్నా!” అన్నాను నవ్వుతూ.

పక్కనే ఉన్న కవిత నెమ్మదిగా అను చెవిలో ఇంగ్లీష్‌లో అంటున్నది “నువ్వు మీ నాన్నని నాన్నా అంటే, ఆయన నిన్ను నాన్నా అంటారేమిటి?” అని.

అది విన్న ప్రసూన పెద్దగా నవ్వి, “అదంతేలే! వాళ్ళిద్దరూ ఎప్పుడూ అలాగే పిలుచుకుంటారు. నేను అదేమిటి అని అడిగితే, దటీజ్ బిట్వీన్ మి అండ్ మై డాడ్ అంటుంది మా అమ్మాయి....”

“ఒకె. లోపలకి వెడదాం. మీ కోసం ముందు వరసలో సీట్లు అట్టే పెట్టాను. మా గ్రూప్ డాన్స్ ఇంకో అరగంటలో వచ్చేస్తుంది. నేను డ్రెస్ ఛేంజ్ చేసుకోటానికి లోపలికి వెళ్ళాలి” అన్నది అను, గబగబా నడుస్తూ.

“నా హెల్ప్ ఏమయినా కావాలా?” నడుస్తూనే అడిగింది, మామూలుగా ఇలాంటి కార్యక్రమాల్లో మేకప్‌లో సహాయం చేసే ప్రసూన.

“నో అమ్మా! వుయ్ కెన్ హేండిల్ ఇట్” అన్నది అను, హాల్లో మా సీట్లని చూపిస్తూ.

ఆస్టిన్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్‌లో రెండు ఇండియా అసోషియేషన్లు ఉన్నాయి. ఒకటి ఇండియా నించి కొత్తగా చదువుకోటానికి వచ్చిన వాళ్ళది. దాన్ని ఇండియా కల్చరల్ అసోషియేషన్ అంటారు. వాళ్ళ కార్యక్రమాలు ముఖ్యంగా హిందీ, తమిళ్ సినిమా పాటల డాన్స్‌లతో నిండి ఉంటాయి.

రెండోది అమెరికాలో పుట్టి పెరిగిన ఇండియన్ సంతతి వారి ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్. వాళ్ళ కార్యక్రమాల్లో ఎక్కువగా హిందీ సినిమా పాటల రీమిక్స్‌లకు డాన్స్‌లూ, బాంగ్రాలాటి గ్రూప్ డాన్స్‌లూ, చిన్న చిన్న ఇంగ్లీష్ కామెడీ స్కిట్స్, ఇంగ్లీష్ పాప్ సంగీతం లాటి కార్యక్రమాలు మొదలైనవి ఉంటాయి. అన్నిటికీ మించి వాళ్ళ అమెరికన్ మిత్రులతో కలిసి, చివరగా చేసే గెస్ట్ బ్రేక్ డాన్సులు ఒక ప్రత్యేక ఆకర్షణ. దాదాపు రెండు వేల మంది దాకా వస్తారు ఆ కార్యక్రమం చూడటానికి. ఇండియన్స్‌తో పాటూ, చాలామంది అమెరికన్స్, చైనీస్, మెక్సికన్స్, అన్ని రకాల వాళ్ళూ వస్తారు.

మేము వెళ్ళి మూడవ వరసలోని మా సీట్లలో కూర్చున్న రెండు నిమిషాల్లోనే లైట్లు ఆపేసి, సరిగ్గా ఏడు గంటలకి కార్యక్రమం ప్రారంభమయింది. వెనకాల స్క్రీన్ మీద, సితార్లూ గిటార్లూ కలిపిన నేపథ్య సంగీతంతో, యుటీ కాంపస్‌లో తీసిన వీడియోలో నలుగురు మాస్టర్స్ ఆఫ్ సెరిమొనీస్‌నీ హాస్య ధోరణిలో పరిచయం చేశారు. ఆ పరిచయం అవుతుండగానే, అందరి చప్పట్ల మధ్యనించీ, ఇద్దరు ఆడ పిల్లలూ ఇద్దరు మగ పిల్లలూ - మొత్తం నలుగురు ఎంసీలూ - చేతిలో మైకులతో స్టేజ్ మీదకు వచ్చి, జోకులతో కార్యక్రమం మొదలు పెట్టారు.

నేను నా డిజిటల్ వీడియో కేమెరా తీసి, కార్యక్రమం రికార్డు చేయటం మొదలు పెట్టాను.

ముందుగా ఇటు అమెరికన్ డాన్స్‌నీ అటు ఇండియన్ డాన్స్‌నీ కలుపుతూ, దాదాపు ఇరవై మంది అమ్మాయిలూ, అబ్బాయిలూ కలిసి “ఉయార్ ది వరల్డ్” అనే పాటకి డాన్స్ చేశారు. అదయిన తర్వాత, కవిత వచ్చి ఒక చక్కటి ఆపెరా పాటని మృదు మధురంగా పాడుతుంటే, ఒక చైనీస్ అమ్మాయి నాజూకుగా అడుగులు వేస్తూ కాలి వేళ్ళ మీద నిలబడి, బాలే టైప్ డాన్స్ చేసింది.

తర్వాత కార్యక్రమంలో హిందీ సినిమాల

ఆవకతవకల మీద ఇంగ్లీష్‌లో ఒక చిన్న స్కిట్ వేశారు. హీరో, హీరోయిన్ చెట్ల మధ్య దాక్కుని, గెంతుతూ పాటలు పాడుతూ ఘాటుగా ప్రేమించుకుంటుంటే, రకరకాల రంగుల దుస్తులతో నలభైమంది అమ్మాయిలూ అబ్బాయిలూ ఎక్కడినించో వచ్చి, వాళ్ళూ డాన్స్ చేస్తున్నారు. నలుగురు అబ్బాయిలు చిన్న చిన్న చెట్టు కొమ్మలు పట్టుకుని చెట్ల లాగా నుంచున్నారు. హీరో హీరోయిన్‌లు అంతమంది ఎక్స్ట్రాలనీ చూసి ఆశ్చర్యపోతూ ప్రేమించుకోటానికి ప్రైవసీ పోయిందే అని బాధపడుతున్నారు. అప్పుడే విలన్ వచ్చి హీరోని కొరడా దెబ్బలు కొడుతున్నాడు. అప్పటిదాకా డాన్స్ చేసిన ఎక్స్ట్రాలు అలిసిపోయి అక్కడే చతికిలబడి, సోద్యం చూస్తూ కూర్చున్నారు. తర్వాత హీరోకి విలన్‌కీ ఫైటింగ్. ఫార్ములా ప్రకారం హీరో గెలిచాడు. విలన్ పారిపోయి రాజకీయాల్లో చేరిపోయాడు. హీరోయిన్ ఖాళీగా కూర్చోవటం ఇష్టం లేక హీరోతో మళ్ళీ ఇంకో పాట మొదలు పెట్టింది. ఎక్స్ట్రాలందరూ సోద్యం చూట్టం మానేసి డాన్స్ చేయటం ప్రారంభించారు. ఈలోగా శుభం అన్న సైన్ పట్టుకుని ఒకమ్మాయి వయ్యారంగా నడుస్తూ వెళ్ళిపోయింది.

అందరూ చప్పట్లు కొట్టటం అయ్యాక, "తరువాత డాక్టర్ భారత్ మెహ్‌తా మీతో కొన్ని నిమిషాలు మాట్లాడదామనుకుంటున్నారు" అన్నది ఆకు పచ్చటి చీరని అందంగా కట్టుకుని వచ్చిన ఎంసీ సన్నగా నవ్వుతూ.

డాక్టర్ భారత్ మెహ్‌తా వచ్చి "నేను ఉపన్యాసం ఇవ్వటానికి రాలేదు. ఒక గొప్ప విషయం చెబుదామని వచ్చాను. మీ అందరి హృదయాలనూ తాకే ఒక విషయం చెబుదామని వచ్చాను...." అని ఆయన గొంతు సర్దుకోగానే, ఆడిటోరియంలో అంతా నిశ్శబ్దంగా అయిపోయి ఆయన చెప్పేది వినటానికి సిద్ధమయ్యారు.

"నేను జనవరిలో మీ ప్రోగ్రాం చూడటానికి వచ్చినప్పుడు, మీ అందరితోనూ పది నిమిషాలు మాట్లాడాను. మీరు ఏదో పార్టీ మూడ్‌లో సరదాగా ఉన్నప్పుడు ఆ విషయం మాట్లాడదామా వద్దా అని కొంచెం వెనకాడినా, అది మానవత్వానికి సంబంధించిన విషయం కనుకా, ఆ సమయంలో అది చాలా అవసరమైనది కనుకా, మొఖమాట పడకుండా మీతో మాట్లాడాను. ఇక్కడ చాలామంది అమెరికన్స్, తమ శరీర భాగాలను డొనేట్ చేస్తుంటారు. వాళ్ళు, కళ్ళు, కిడ్నీలు, గుండె..... ఇలా శరీరంలో ఏ భాగం ఇద్దామనుకుంటున్నారో, అది వాళ్ళ పేరుతో వాళ్ళ డ్రైవింగ్ లైసెన్స్ డేటా బేస్‌లో నమోదు అవుతుంది. వాళ్ళు చనిపోగానే, వెంటనే హాస్పిటల్ వాళ్ళు వచ్చి ఆ శరీర భాగాలను తీసుకు వెళ్ళి, అవి అవసరమైన వారికి అమరుస్తారు. అలాగే ఇక్కడ రక్తదానం చేసే వాళ్ళు కూడా చాలా ఎక్కువ. దానికన్నా గొప్పది బోన్ మేరో ఇవ్వటం. లుకీమియా లాటి కాన్సర్ వచ్చినప్పుడు మనిషి బ్రతకటానికి అదొక్కటే ఆశ. బోన్‌మేరో అంటే ఎముకల మధ్యన ఉండే మెత్తటి టిష్యూ. అది శరీరంలోని రకరకాల ఎముకలలో నించి తీయవచ్చు. స్టెర్న్, మోకాలు, ముంజేయి, భుజం దగ్గర ఉన్న ఎముకలలో నించి ఇంజెక్ట్ చేసి దాన్ని బయటకు తీస్తారు. తర్వాత ఆ మేరో అవసరమైన వారికి, ముందుగా శరీరంలోని కాన్సర్ సెల్స్‌ని రేడియేషన్ ద్వారా నిర్మూలిస్తారు. తర్వాత సెడేషన్ ఇచ్చి, ఆ రోగికి బోన్ మేరోని ఎక్కిస్తారు. అది నెమ్మదిగా రోగి శరీరంలో పెరిగి, కాన్సర్ కణాలు వ్యాపించకుండా చేస్తుంది. ఆ బోన్ మేరో పెరిగేదాకా రోగిని ఐసొలేషన్‌లో పెట్టటం, కావలసిన ఆ గ్రోత్ ఫాక్టర్ కోసం సైక్లో స్పోరిన్ లాటి యాంటీ రిజెక్షన్ డ్రగ్స్ ఇవ్వటం లాటివి చేస్తారనుకోండి. కాకపోతే ఇక్కడ ఒక తిరకాసు ఉంది. తీసుకునేవారి బోన్ మేరో, ఇచ్చేవారి బోన్ మేరోతో సరిగ్గా కలవాలి. దాన్నే మేచింగ్ అంటారు. మామూలుగా అక్కాచెల్లెళ్ళదో, అన్నా తమ్ముళ్ళదో మేచ్ అయే అవకాశం ఉంది. అది కూడా నాలుగు పాళ్ళల్లో ఒక పాలు మాత్రమే. తర్వాత తల్లిదండ్రులది మేచ్ అయే అవకాశం ఉంది. కొన్ని సందర్భాలలో, ముక్కూ ముఖం తెలియని వాళ్ళతోనూ, ఇంకా అరుదుగా ఒకే దేశం కాని వాళ్ళతోనూ కూడా మేచ్ అయే అవకాశం ఉంది. మేచ్ అయిందా లేదా అన్నది కొన్ని పరీక్షలు చేసి తెలుసుకోవచ్చు. చాలామంది అమెరికన్లు ఈ బోన్ మేరో ఇస్తున్నారు. ఇది మనస్ఫూర్తిగా ఇచ్చేవారికి, పెద్ద కష్టమేమీ కాదు. లోకల్ సెడేషన్ ఇచ్చి ఒక్క పూటలో పని పూర్తి చేస్తారు" డాక్టర్ భారత్ మెహ్‌తా చెప్పటం ఆపి, ఒకసారి ప్రేక్షకుల వేపు పరికించి చూసి, కళ్ళజోడు సర్దుకుని మళ్ళీ చెప్పటం కొనసాగించాడు.

"లుకీమియాలాటి ఈ రోగాలు వస్తున్న ఇక్కడి ఇండియన్స్‌కి మాత్రం బోన్ మేరో దొరకటం చాలా కష్టమయిపోతున్నది. చాలా కుటుంబాల్లో ఒకళ్ళో ఇద్దరో మాత్రమే పిల్లలుండటం, వాళ్ళ బోన్ మేరో ఇచ్చినా అది మేచ్ కాకపోవటం, మిగతా దగ్గరి చుట్టాలు అమెరికాలో కాక దూరంగా ఇండియాలో ఉండటం, అమెరికాలో మనవాళ్ళు చాలామంది తమ బోన్ మేరో ఇవ్వటానికి ముందుకు రాకపోవటం కొన్ని కారణాలు. అందుకే నేను వెళ్ళిన ప్రతిచోటా కనపడినవారిని అందరినీ అర్థిస్తున్నాను. బోన్ మేరో ఇవ్వమని. ఈ బోన్ మేరో తీసుకున్న వాళ్ళు కొందరు పది పదిహేనేళ్ళకన్నా బ్రతకక పోవచ్చు. కానీ ప్రతి బోన్ మేరో దానం, ఇంకో ప్రాణాన్ని కొన్నాళ్ళయినా నిలబెడుతుంది. అయినా ముందుకు వచ్చి ఆ మంచిపని చేసే వారి సంఖ్య ఎంతో తక్కువగా ఉంది. దాని ఫలితంగా బోన్ మేరో దొరకక చాలామంది చనిపోతున్నారు. పోయినసారి నేను మీ కార్యక్రమంలో ఈ మాట చెప్పినప్పుడు కొంతమంది ముందుకు వచ్చారు. ఈ యజ్ఞంలో పాల్గొన్న, పాల్గొంటున్న వారందరికీ నా ధన్యవాదాలు మనసారా చెప్పుకుంటున్నాను. వారందరిలోకీ ఒక అమ్మాయి ఒక ఇరవై ఏళ్ళ మానవత్వం ఉన్న మనిషి, పేరు ఒక నిమిషంలో చెబుతాను, నా దగ్గరకి వచ్చింది. తనకి బోన్ మేరో ఇవ్వాలని ఉంది కానీ, ఇంజెక్షన్ చేస్తుంటేనే ఆ బాధ భరించలేని తను భయపడుతున్నాననీ ఏం చేయాలో తోచటం లేదనీ అన్నది. నేను ఎంతమంది ఈ బోన్ మేరో కోసం ఎదురు చూస్తున్నారో, వాళ్ళ ప్రాణాలు కాపాడటం ఎంత ఉదాత్తమైన విషయమో చెప్పి, నిర్ణయం మాత్రం ఆ అమ్మాయికే వదిలేశాను. ఆ అమ్మాయి, ఇంకేమీ ఆలోచించకుండా, వెంటనే బోనే మేరో ఇవ్వటానికి అంగీకరించింది. మర్నాడే ఆమెకు రక్తపరీక్ష చేసి, ఆ వివరాలన్నీ డేటా బేస్‌లో పెట్టాను."

అందరూ నిశ్శబ్దంగా వింటున్నారు. నేనూ కుర్చీలో శబ్దం కాకుండా సర్దుకు కూర్చున్నాను. ప్రసూన కళ్ళార్పకుండా వింటున్నది.

"ఆ బోన్ మేరో మేచ్ అయినవాళ్ళు ఎవరయినా మా డేటాబేస్‌లో ఉన్నా, ఆ అవసరాలు మాకు తెలిపినా, వెంటనే మేము అవి మేచ్ చేసి, ఆ ఇన్‌ఫర్మేషన్ వాళ్ళకి అందిస్తాము. జనవరిలో ఈ అమ్మాయి బోన్ మేరో విశేషాలు డేటాబేస్‌లో పెడితే, మే ఏడో తారీకు అంటే ముప్పై అయిదు రోజుల క్రితం ఆ అవసరం వచ్చింది. హ్యూస్టన్‌లో పదేళ్ళ ఇండియన్ కుర్రవాడు లుకీమియాతో



## ఆడువారి మాటలు


'ఆడువారి మాటలకు అర్థాలు వేరులే'అన్నాడు వెనకటికి ఓ కవి. అదే మళ్ళీ రిపీట్ చేశాడు పవన్ కళ్యాణ్. నా వయసు కేవలం ఇరవై మూడేళ్లే అంటోంది మహిమా చౌదరి. కావలిస్తే నా పాస్‌పోర్ట్‌లో డేటాఫ్ బర్త్ చూసుకోండి అని దబాయిస్తుంది (తను చెప్పిందే నిజమైతే పాస్‌పోర్ట్ సాక్ష్యం ఎందుకూ?)

బాధపడుతున్నాడు. కీమో థెరపీ, రేడియేషన్ లాటివి ఎన్నిసార్లు చేసినా, కాన్సర్ సెల్స్ అప్పటికి చచ్చిపోవటం, మళ్ళీ వెంటనే పుట్టుకు రావటం జరుగుతున్నది. దాని ఫలితంగా ఎఱ్ఱటి రక్తకణాలన్నీ తెల్లగా మారిపోతున్నాయి. ఆ చిన్న పిల్లాడు ఇంకో వారం రోజుల కన్నా బ్రతకడని తీర్మానించారు డాక్టర్లు. కాకపోతే అదృష్టవశాత్తూ అతనికి ఇందాక నేను చెప్పిన అమ్మాయి బోన్ మేరో మేచ్ అయింది. ఆ అమ్మాయిని కాంటాక్ట్ చేస్తే, ఆ కుఱ్ఱాడి జీవితం నిలబెట్టటానికి హ్యూస్టన్ వచ్చి బోన్ మేరో ఇవ్వటానికి వెంటనే ఒప్పుకున్నది. అయితే ఫైనల్ పరీక్షల మధ్యలో ఉన్నాననీ, పరీక్షలయే దాకా ఒక వారం రోజులు ఆగమన్నది. కానీ ఆ పిల్లవాడి పరిస్థితి ఏమీ బాగా లేదు. ఆలస్యం చేయటం వల్ల అతనికి ప్రాణం పోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. అతని శ్వాశకి ప్రాణం పోసే ఆశ ఇదొక్కటే. తను ఇప్పుడు పరీక్షలు మానేస్తే ఆ సంవత్సరం గ్రాడ్యుయేట్ అవదు. దానితో మెడికల్ కాలేజీలో ఆ సంవత్సరం చేరటానికి వీలుపడదు. అంటే ఆ అమ్మాయి మెడికల్ కెరీర్ ఒక సంవత్సరం వెనక పడుతుంది. కానీ ఇక్కడ చెప్పుకోదగ్గ విశేషమేమిటంటే, ఆ అమ్మాయి ఈ విషయంలో నిర్ణయం తీసుకోటానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. ఆ కుఱ్ఱవాడి భవిష్యత్తు కోసం, తన భవిష్యత్తుని ఖాతరు చేయకుండా బోన్ మేరో ఇవ్వటానికి వెంటనే ఒప్పేసుకుంది. అంతేకాక, ఈ విషయంలో వెనకా ముందు లాడుతున్న తన తల్లిదండ్రులను కూడా ఒప్పించింది. రెండు రోజులు పరీక్షలు మానేసి, హ్యూస్టన్ వెళ్ళి బోన్ మేరో ఇచ్చి ఆ కుఱ్ఱాడికి ప్రాణం పోసింది. ఇది జరిగి ఇప్పటికి సరిగ్గా నెల రోజులు అయింది. శుభవార్త ఏమిటంటే, అతను బాగా కోలుకుంటున్నాడు. అతనిలో ఇప్పుడు బాగా తేడా కనిపిస్తున్నది. ఆ అమ్మాయిని ఇప్పుడు మీకు పరిచయం చేస్తాను. తర్వాత చేయబోయే గ్రూప్ డాన్స్‌లో ఆ అమ్మాయి కూడా ఉంది. ఆమె పేరు వసంత. ప్లీజ్ జాయిన్ మి ఇన్ వెల్‌కమింగ్ వసంత....." అన్నాడు డాక్టర్ భారత్ మెహ్తా.

వెనకాల తెర మీద, వసంతా బోన్ మేరో తీసుకున్న ఆ పదేళ్ళ కుఱ్ఱాడూ కలిసి తీయించుకున్న ఫోటోన్ని ప్రాజెక్ట్ చేశారు. మెరిసిపోతున్న నీలం రంగు డ్రెస్‌లో స్టేజ్ మీదకు వచ్చింది ఆ ఇరవై ఏళ్ళ అందమైన వసంత.

వచ్చి నడుం వంచి అందరికీ అభివందనం చేసింది. తర్వాత చేతులు జోడించి నమస్కారం చేసింది.

నాకెందుకో అలాటి మానవత్వానికి సంబంధించిన సంఘటనలు చూస్తుంటే ఒళ్ళు



**ఎన్టీఆర్ ఆశ!**

నటించింది ఒక్క సినిమాలోనే అయినా తాతగారి చలవ వలన మంచి క్రేజ్ వచ్చింది. స్టార్ ప్రొడ్యూసర్లు వస్తున్నారు. స్టార్ డైరెక్టర్స్ వస్తున్నారు. నాతో యాక్షన్ పిక్చర్స్ ప్లాన్ చేస్తున్నారు. నన్ను యాక్షన్ హీరో అంటున్నారు. ఇదంతా తాతగారి చలవే! అయితే నాది ఒకటే ఆశ! తాతగారిలా పౌరాణిక పాత్రలు కూడా చేసి శెహభాష్ అనిపించుకోవాలి అంటున్నాడు (ఆశలు వుంటాయి అందరికీ. అవి నెరవేరేది కొందరికే!)

పులకరిస్తుంది. ఏదో అవ్యక్తమైన అనుభూతితో ఒళ్ళు తేలిపోతోంది. నాకు తెలియకుండానే లేచి నుంచున్నాను. చప్పట్లు కొట్టటం మొదలు పెట్టాను. అందరూ నాతో పాటే లేచి నుంచొని, చప్పట్లు కొడుతూ రెండు మూడు నిమిషాలు, వసంతకి స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

డాక్టర్ భారత్ అన్నాడు. "వసంతకి మా మెడికల్ అసోషియేషన్ తరపున వెయ్యి డాలర్లు స్కాలర్‌షిప్ ఇస్తున్నాం" అని ఒక చెక్, ఒక ట్రోఫీ ఆమెకు అందించాడు.

పక్కనే ఉన్న ప్రసూన వేపు చూశాను. ఆవిడ కళ్ళల్లో నీటి బిందువులు లైటు కాంతిలో మెరుస్తున్నాయి.

తర్వాత మా అమ్మాయి అను, వసంతలతో కలిసి మరో పదిమంది డాన్స్ చేస్తుంటే వీడియో తీశాను.

ప్రోగ్రాం పూర్తయ్యాక, అను పక్కనే ఉన్న వసంతకి కుడిచేత్తో షేక్ హాండ్ ఇచ్చి, ఎడమ చేత్తో ఆమె చేయి పట్టుకుని మృదువుగా నొక్కి, "చాలా మంచి పని చేశావ్ వసంతా" అని మనసారా అభినందించాను.

"థాంక్స్ అంకుల్" అని వసంత పెదిమలు కదులుతున్నప్పుడు, "డాన్స్ కూడా బాగా చేశావ్!" అన్నాను నవ్వుతూ.

"మరి నేనో..." అడిగింది అను.

"కోరియోగ్రాఫర్‌వి కదా. యు ఆర్ సుపర్బ్. నీ డాన్స్ నాకు ఎప్పుడూ బాగానే ఉంటుంది. కంగ్రాట్యులేషన్స్ టు బోత్ ఆఫ్ యు" అన్నది ప్రసూన తనుకూడా ఇద్దరినీ అభినందిస్తూ.

ఇది జరిగిన వారం రోజులకి టీవీ చూస్తుంటే ఒక వార్త నన్ను ఆకర్షించింది. వెంటనే ప్రసూనని పిలిచాను. "ఈ షో చూడు. మంచి టాపిక్" అన్నాను.

ఎప్పుడూ అలాటి ప్రోగ్రామ్స్ ఎంతో ఇష్టంగా చూసే ప్రసూన, వెంటనే వచ్చి నా పక్కనే కూర్చున్నది.

అది కెనడాలో జరిగిన విషయం. అనగా అనగా కెనడాలో ఒకాయనా ఒకావిడా ఉన్నారు. వాళ్ళకో నాలుగేళ్ళ అబ్బాయి. పాపం ఆ అబ్బాయికి కాన్సర్, అదృష్టవశాత్తూ ఇంకా చాలా ఎర్లీ స్టేజ్‌లోనే ఉందిట. అతనికి బోన్ మేరో ఇస్తే తగ్గే అవకాశాలు ఉన్నాయి కానీ, మాచింగ్ బోన్ మేరో దొరకలేదు. ఆశలు వదులుకోవాల్స వచ్చేటట్టుంది. కొన్నాళ్ళు మాత్రలతోనూ, ఇంజెక్షన్లతోనూ, మరి కొన్నాళ్ళు కీమో థెరపీ తోనూ, రేడియేషన్‌తోనూ.... అలా రెండు మూడేళ్ళదాకా నెట్టవచ్చు, కానీ ఆ పైన మాత్రం క్షేమం చేయగలిగేది ఏమీ లేదు అన్నారు డాక్టర్లు. ఆ సమయంలో ఆ దంపతులు ఒక విచిత్రమైన నిర్ణయం తీసుకున్నారు. ఇంకో సంవత్సరం ఆగి మరో సంతానాన్ని కావాలనుకుంటున్న ఆ దంపతులు, అలా ఆగకుండా ఆ పేషెంటుకి ఒక తమ్ముడినో, చెల్లెలినో త్వరగా ఈ భూలోకంలోకి తీసుకురాగలిగితే, ఆ బోన్ మేరో మేచ్ అయితే, ఆ నాలుగేళ్ళ కుఱ్ఱాడికి ప్రాణం పోయవచ్చుకదా అనుకున్నారు. ఆ మాట డాక్టర్లతోనూ కాన్సర్ రీసెర్చి సైంటిస్టులతోనూ అంటే, అది కొంచెం విడ్డూరంగానే ఉన్నా, ఆ పరిస్థితుల్లో అలా చేసినందువల్ల పెసరకాయంత అవకాశం ఉందనీ, ఆ ప్రయత్నం వల్ల నష్టమేమీ లేదనీ సలహా ఇచ్చారుట. వాళ్ళకి రెండో పిల్లాడు పుట్టిన మూడు నెలలకి అతని బోన్ మేరో పరీక్షిస్తే, అదృష్టవశాత్తూ అది మేచ్ అయింది. ఆ పసికూన కొంచెం పెద్ద వాడయితే మంచిదని, ఇంకొక పది నెలలు ఆగారు. ఈలోగా పెద్ద కొడుకు ఆరోగ్యం క్షీణించటం మొదలు పెట్టింది. అందుకని వెంటనే ఆ పదమూడు నెలల పసికందు దగ్గరనించి, బోన్ మేరో తీసి అతనికి ఇచ్చారు. ఇద్దరు పిల్లలూ నెమ్మదిగా కోలుకున్నారు. ఇది జరిగి అప్పటికి రెండేళ్ళు పైన అయింది. ఇద్దరు పిల్లలూ ఆరోగ్యంగా ఉన్నారు. ఆ పిల్లలిద్దరూ కలిసి ఆడుకోవటం టీవిలో చూపించారు. కాకపోతే అలా చేయటం మంచిదా కాదా అన్న చర్చ మొదలయింది టీవిలో. ఒక కొడుకుని బ్రతికించటానికి రెండో వాడిని సిద్ధం చేయటం, అంత పసికూనని పెద్దవాడి ప్రాణానికి అడ్డం వేయటం కొందరికి వింతగానే ఉంది. రకరకాల పేపర్లూ, వ్యక్తులూ, డాక్టర్లూ వ్యక్తపరిచిన బేధాభిప్రాయాలు వినిపించారు. టీవిలో ఇంకా చర్చ

జరుగుతున్నది.

ప్రసూన సోఫాలో నించీ లేస్తూ - "కథ సుఖాంతం అయింది కదా. అదే మనకి కావలసింది. సంవత్సరం వయసు పసి వెధవ వాళ్ళన్నయ్యకి ప్రాణం పోశాడు చూడు. అదీ - నన్నూ నిన్నూ మనలాటి వాళ్ళందర్నీ కదిలించిన విషయం.... ద టీజ్ గ్రేట్!" అన్నది.

మర్నాడు మధ్యాహ్నం సమోసాలు చేసింది ప్రసూన. మేము చెరో రెండు తిని కాఫీలు తాగుతున్నప్పుడు అన్నది. "అనుకి సమోసాలు బాగా ఇష్టమని ఒక పది సమోసాలు పాక్ చేశాను. అపార్ట్‌మెంట్‌కి వెళ్ళి ఇచ్చి వస్తావా?" అన్నది.

కాఫీ తాగుతూ "ఇద్దరం కలిసే వెడదాం...." అన్నాను.

"ఇద్దరం వెడితే, దొడ్లో కరివేపాకు మొక్కలకీ గులాబీ మొక్కలకీ, కౌ మెన్యూర్ ఫెర్టిలైజర్ ఎవరేస్తారూ! నువ్వు చేస్తావా ఆ పని" అన్నది ప్రసూన ఒక విసురు విసురుతూ. ఎంత కోపం నటించినా ఆమె పెదిమల వెనక దాక్కున్న చిరునవ్వు కనిపిస్తూనే ఉంది.

కౌ మెన్యూర్ అంటే ఆవు పేడ. అందుకే వెంటనే అన్నాను "వద్దులే ఆ పనులేవో నువ్వే చెయ్యి. నేను వెడతాలే...." అని.

అను అపార్ట్‌మెంట్ యూనివర్సిటీకి దగ్గరలోనే. అంటే మా ఇంటికి ఇరవై మైళ్ళ దూరం అన్న మాట. ఫోన్ చేసి ఇంకో అరగంటలో అక్కడ ఉంటానని చెప్పి, సమోసాల పాకెట్ తీసుకుని బయల్దేరాను.

నేను వెళ్ళేసరికీ పార్కింగ్ లాట్‌లో హడావిడిగా ఎదురు చూస్తున్నది అను.

"నన్ను రిసీవ్ చేసుకోటానికి వచ్చావా?" అన్నాను నవ్వుతూ.

సీరియస్‌గానే అన్నది "కాదు నాన్నా. వసంత ఫోన్ చేసింది. ఏమీ చెప్పలేదు. ఏడుస్తున్నట్టు అనిపించింది. వెంటనే వెడదామనుకున్నాను. కానీ నువ్వు వస్తానన్నావు కదా అని ఆగాను.... నేను వెడతాను...."

నాకెందుకో వసంత ఏడుస్తున్నది అంటే బాధ వేసింది. అలాటి మంచి పిల్లల కళ్ళల్లో నీళ్ళు రాకూడదు. అందుకే "నేను కూడా వస్తాను పద. ఇద్దరం వెడదాం" అన్నాను.

ఎప్పుడూ వద్దనే అను, ఈసారి అలా అనలేదు. "నీ కారులో వెడదాం" అని కారెక్కింది.

అను దారి చూపిస్తుంటే వసంత వుండే అపార్ట్‌మెంట్‌కి వెళ్ళాం. దగ్గరే. ఐదు నిమిషాలు కూడా పట్టలేదు.

కాలింగ్ బెల్ నొక్కితే, కిటికీలోనించి మమ్మల్ని చూసి తలుపు తీసింది.

"హవ్వార్యూ అంకుల్" అని నాతో అని, అనుని వాటేసుకుంది.

"రాజేష్ ప్రొద్దున్నే చనిపోయాట్ట" అని కళ్ళల్లో నీళ్ళు పెట్టుకుంది.

రాజేష్ ఎవరు అంటున్న నన్ను వారిస్తూ "వసంత హ్యూస్టన్‌లో బోన్ మేరో ఇచ్చిందే.... అతను" అన్నది అను.

అది విని నీరుగారిపోయాను. పాపం ఎంతో సదుద్దేశ్యంతో తన చదువుని కూడా త్యాగం చేసి అతనికి సహాయం చేసింది. ఎందుకిలా అయింది. చాలా బాధ వేసింది.

"నా బోన్ మేరో మేచ్ అయింది. మరి ఇప్పుడిలా ఎందుకయిందో. మే బి దేరీజ్ సమ్ ప్రోబ్లం విత్ మి అండ్ మై బోన్ మేరో. పాపం రాజేష్ ఎంతో ఆశ పడ్డాడు. మళ్ళీ తనకి కొత్త లైఫ్ వస్తున్నదని" ఆ అబ్బాయితో కలిసి తీయించుకున్న ఫొటోని చూస్తూ అన్నది వసంత. ఆమె గొంతు బొంగురు పోయింది. అను భుజం మీద తల పెట్టుకున్నది.

అను వసంత భుజం మీద చేయి వేసి దగ్గరకు తీసుకున్నది. "నీ ప్రయత్నం నువ్వు చేశావ్? అంతకన్నా మనం చేసేదేముంది" అన్నది.

"లేదు. సమ్ థింగ్ వెంట్ రాంగ్. నేను కూడా అనుమానిస్తూ ఏమీ బోన్ మేరో ఇవ్వలేదు. మనస్ఫూర్తిగానే, అతని ప్రాణం నిలుస్తుందనే ఆశతోనే ఇచ్చాను" అన్నది వసంత. ఆ అమ్మాయి తెల్లటి బుగ్గల మీద కడిగిన ముత్యాల్లా ఉన్నాయి కన్నీటి బిందువులు.

"నువ్వు సమయానికి ముందుకి వచ్చి, అతనికి ప్రాణం పోసి చాలా మంచి పని చేశావ్ వసంతా.... ఎంతమంది చేస్తారలా.... సో డోంట్ ఫీల్ బాడ్..... మన ప్రయత్నం మనం చేసినా ఇలాటివి జరుగుతూనే ఉంటాయి.... లైఫ్ ఈజ్ లైక్ దట్" వయసులో ఎంతో పెద్దవాడినయినా , ఎలా ఓదార్చాలో నాకూ తెలియటం లేదు.

వసంత మాట్లాడలేదు. వెక్కి వెక్కి ఏడుస్తున్నది. అను ఆ అమ్మాయిని హత్తుకుని, ఆమె వీపు మీద చేత్తో నెమ్మదిగా రుద్దుతున్నది.

కొంచెం ముందుకు జరిగి సాలోచనగా అన్నాను. "నీకో చిన్న కథ చెబుతాను వసంతా. నీలాటి ఒక మంచి మనిషి సముద్రపు ఒడ్డున నడుస్తున్నదిట. సముద్రంలో నించి అలలతో బయటికి కొట్టుకు వచ్చి, చావబోతూ ఇసకలో ఎగిరెగిరి పడుతున్న బంగారం రంగు చేపల్ని తీసి, మళ్ళీ నీళ్ళల్లో పడేస్తున్నదిట. అలా ఒక దాని తర్వాత మరొకటి.

ఆమె వెనకనే నడుస్తూ, ఈ కార్యక్రమాన్ని వింతగా చూస్తున్న ఒక పెద్దమనిషి "ఏమిటమ్మా! నీకు పిచ్చెక్కలేదు కదా! ఎన్ని చేపల్ని అలా నీళ్ళల్లో పడేస్తావ్. ఇంకా ఒడ్డున ఎన్ని ఉన్నాయో చూడు. దాని వల్ల ఏమిటి లాభం...." అని అడిగాడు.

ఆ అమ్మాయి ఒడ్డున కొన ఊపిరితో ఉన్న ఇంకో చేప పిల్లని చేతిలోకి తీసుకుని, "నేనొక్కదాన్నే ఈ చేపలన్నిటికీ ప్రాణం పోయలేనని తెలుసు. నేను చేస్తున్న ఈ పని వల్ల నాకూ నీకూ లాభం ఉందో లేదో నాకు తెలీదు కానీ, ఇదుగో ఈ చేప పిల్లకు లాభం ఉంది. నేనిలా చేయటం వల్ల దాని ప్రాణం నిలుస్తుంది" అని ఆ చేప పిల్లని నీళ్ళల్లోకి వదిలింది.

ఆ పెద్ద మనిషి మళ్ళీ నవ్వుతూ "ఆ చేప పిల్లని నీళ్ళల్లో మిగతా చేపలు బ్రతకనిస్తాయంటావా?" అన్నాడు.

ఆ అమ్మాయి కూడా నవ్వుతూ, "అది నా చేతుల్లో లేదు. నేను చేయదలుచుకున్న పని నేను చేశాను. తర్వాత ఏం జరిగినా నేను ఆ చేపకు పోసిన ప్రాణం, ఒక మంచిపనిగానే మిగిలిపోతుంది కదా. నాకు ఆ తృప్తి చాలు" అన్నది.

"ఆ అమ్మాయి ఆ బంగారు చేపని ఆ సమయంలో చనిపోకుండా ఆపగలిగింది. మళ్ళీ బ్రతికేటట్టు చేసింది. మానవత్వం ఉన్న మనిషిగా చేసిన మంచిపని ఎప్పుడూ గొప్పదే. ఒక్కొక్కసారి మనం అనుకున్న ఫలితాలు ఇవ్వకపోయినా, మనం చేసిన మంచి పనిలోని ఔన్నత్యం మరుగున పడదు కదా! అవునంటావా?" అన్నాను.


వసంత నా కళ్ళల్లోకి సూటిగా చూసింది. ఒక్క క్షణం ఆలోచించింది.

అర్థం అయినట్టుగా తలవూపింది.

నేను లేచి వెళ్ళి, ఆమె తల మీద చేయి వేసి ఆప్యాయంగా నిమిరాను.

(నిజంగా జరిగిన ఈ కథలోని "మా ఊరి మరో వసంతం" చిరంజీవి లక్ష్మీభార్గవ్‌ని మనసారా అభినందిస్తూ) ❋

**అక్షయ్ ఆకాంక్ష**



అక్షయ్ అందగాడే కాదు, అందమైన మాటకారి కూడా. నిన్నటి వరకూ రొమేన్సులో నేనే ముందు అనుకొనేవాడు. ఇప్పుడు నేనే మారి పోయాను మొర్రో అంటున్నాడు. ఇప్పుడు నా జీవిత లక్ష్యం ఒక్కటే నేనర్జంటుగా పిల్లల్ని కనాలి. ఎంతమందిని కంటే అంత హేపీగా ఫీలవుతాను అంటున్నాడు అక్షయ్. (అనుకోవడం వరకూ అందంగానే వుంది. ఆచరణలో కనిపించొద్దూ?)